క్లుప్తంగా

మృతుడి కుటుంబానికి రూ.లక్ష ఆర్థికసాయం

నార్కట్‌పల్లి : మండలంలోని బ్రాహ్మణవెల్లెంల గ్రామానికి చెందిన దామెర సైదులు గుండె నొప్పితో మృతి చెందాడు. ఈ విషయం తెలిసిన రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి రూ.లక్ష ఆర్థిక సాయాన్ని బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఊశయ్యకు ఇచ్చి పంపారు. మృతుడి కుటుంబ సభ్యుల ఇంటికి వెళ్లి రూ.లక్షను ఊశయ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో వడ్డే భూపాల్ రెడ్డి, చిరుమర్తి ధర్మయ్య, సత్తయ్య, నరసింహ, పాల్గొన్నారు.

వలంటీర్లకు అభినందన

నల్లగొండ టూటౌన్‌: నల్లగొండలోని ఎంజీ యూనివర్సిటీలో వారం రోజులు నిర్వహించిన ఎన్‌ఎస్‌ఎస్ ప్రత్యేక శిబిరం బుధవారం ముగిసింది. ఈ సందర్భంగా ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్‌-2, 4 విభాగం వలంటీర్లను సైన్స్ కాలేజీ కె.ప్రేమ్‌సాగర్ అభినందించారు. ఆటల పోటీల్లో విజేతలుగా నిలిచిన వలంటీర్లకు బహుమతులు, పాల్గొన్న వలంటీర్లకు టీషర్టులు, సర్టిఫికెట్లు ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మద్దిలేటి పసుపుల, ఆర్ రూప, జి.సుధాకర్, బి వీరస్వామి పాల్గొన్నారు.

గ్రంథాలయానికి పుస్తకాలు అందజేత

చిట్యాల : మున్సిపాలిటీలోని పదో వార్డుకు చెందిన ఎన్‌ఆర్‌ఐ రవి -మాధవి దంపతులు అందించిన వివిధ రకాల పోటీ పరీక్షల, వ్యక్తిగత వికాసానికి చెందిన సుమారు రూ.15వేల విలువగల 20రకాల పుస్తకాలను బుధవారం ఆ వార్డు మాజీ కౌన్సిలర్ శిలివేరు మౌనిక శేఖర్‌లు గ్రంథాలయానికి అందజేశారు. ఈ సందర్భంగా లైబ్రేరియన్ సందినేని అనిల్‌కుమార్ మాట్లాడుతూ గ్రంథాలాయాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిలివేరు లింగస్వామి, గంజి కృష్ణయ్య, తడక క్రిష్ణ, కేమ కృష్ణమూర్తి, కేమ కిషోర్, లక్ష్మీ, కవిత, మంజుల పాల్గొన్నారు.

రిటైర్డు ఉద్యోగుల సంఘం కార్యవర్గం ఎన్నిక


కందాల పాపిరెడ్డి, అధ్యక్షుడు


వీరమల్ల రవీందర్, కార్యదర్శి

నకిరేకల్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగుల సంఘం నకిరేకల్ శాఖ నూతన కార్యవర్గాన్ని మూసీ రోడ్డులోని ఆసంఘ భవనంలో ఏక గ్రీవంగా ఎనుకున్నారు. అధ్యక్షుడిగా కందాల పాపిరెడ్డి, కార్యదర్శిగా వీరమల్ల రవీందర్, కోశాదికారిగా చిక్కు రవీందర్, గౌరవ అధ్యక్షుడిగా వంటల రామలింగం, అసోసియేట్ అధ్యక్షుడిగా పోతుల రాంచంద్రయ్య, ఉపాధ్యక్షులుగా పోతులు వెంకటనారయణ, పూజర్ల ఉత్తర, జాయింట్ సెక్రెటరీగా భిక్షంరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెకటరీగా పి. అంజయ్య, ప్రచార కార్యదర్శిగా ఎస్ ఆంజనేయులు, ముఖ్య సలహాదారుడు కందుల సోమయ్యలు ఎన్నికయ్యారు. నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన కందాల పాపిరెడ్డి మాట్లాడుతూ సంఘ నూతన భవనం తన పదివీ కాలంలో పూర్తి చేస్తానని హమీ ఇచ్చారు.

స్టడీ మెటీరియల్ అందజేత

శాలిగౌరారం : మండలంలోని ఇటుకులపహాడ్ ప్రాథమిక పాఠశాలలో నవోదయ ప్రవేశపరీక్ష రాసే విద్యార్థులకు గ్రామ మాజీ సర్పంచ్ ఇంద్రకంటి ముత్తయ్య జ్ఞాపకార్థం అతని కుమారుడు శ్రీనివాస్ అందించిన స్టడీ మెటీరియల్‌ను బుధవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుడు సుల్తాన్ యల్లయ్య విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా యల్లయ్య మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధతో చదివి నవోదయ ప్రవేశ పరీక్షలో ఉత్తమ మార్కుల సాధించి సీట్లు పొందాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

కనగల్: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని తహసీల్దార్ బి. పద్మ అన్నారు. బుధవారం కనగల్ హైస్కూల్లో విద్యార్థులకు నిర్వహించిన మండల స్థాయి ఖోఖో, వాలీబాల్, కబడ్డీ పోటీలను ఆమె ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు. 350 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొనగా ప్రతిభ కనబరిచిన 180 మంది విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు ఎంఈఓ వి. పద్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కె. సుమలత, ఎస్ ఐ కె. రాజీవ్ రెడ్డి, పాఠశాల హెచ్‌ఎం సృజన కుమారి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ థామస్, పీడీలు పాల్గొన్నారు.

సంక్షేమ బోర్డు పరిరక్షణకు పోరాడాలి

మునుగోడు : భవన నిర్మాణ సంక్షేమ బోర్డు రక్షణకు కార్మికులంతా ఐక్యంగా పోరాడాలని తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్ రాష్ట్ర కార్యదర్శి చిన్నపాక లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన సీఐటీయూ మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. ఈ సమావేశంలో ముత్యాలు, సైదులు, సైదులు, రవీందర్, పాల్గొన్నారు.

వీరనారి చాకలి ఐలమ్మకు నివాళి


నల్లగొండటౌన్ : ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ సత్యం, ప్రజాసంఘాల నాయకులు


నకిరేకల్ : ఐలమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ రజిత, బీసీ ఫైనాన్స్ మాజీ చైర్మన్ శంబయ్య

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరవనిత చాకలి ఐలమ్మ వర్ధంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. వివిధ పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

- సాక్షి నెట్‌వర్క్


నల్లగొండ టౌన్ : సీపీఎం కార్యాలయంలో..


నల్లగొండ టూటౌన్ : బీజేపీ ఆధ్వర్యంలో..


మర్రిగూడ : సీపీఎం ఆధ్వర్యంలో..


చిట్యాల : ప్రజా సంఘాల ఆధ్వర్యంలో..


కేతేపల్లి : సీపీఎం ఆధ్వర్యంలో..


కట్టంగూర్ : ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న రజక సంఘం నాయకులు


గట్టుప్పల్ మండల కేంద్రంలో..


శాలిగౌరారం : రజకసంఘం ఆధ్వర్యంలో..

రైతులను ఒప్పించి భూములు తీసుకోవాలి

మునుగోడు : రీజినల్ రింగు రోడ్డు నిర్మాణానికి అవవసరమైన భూమి రైతులను ఒప్పించి తీసుకోవాలి తప్ప, ఆ రైతుల నుంచి బలవంతంగా లాక్కునే ప్రయత్నం చేస్తే సహించబోమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ పక్షనేత కూనంనేని సాంబశివరావు హెచ్చరించారు. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు పల్లా వెంకట్ రెడ్డితో కలసి నల్లగొండ నుంచి హైదరబాద్‌కు వెళ్తూ మునుగోడులోని ఓ హోటల్ వద్ద టీ తాగుతూ మాట్లాడారు. త్రిపుల్‌ఆర్ రోడ్డుకు అవసరమైన భూ భూ సేకరణలో ప్రభుత్వం పక్షపాత వైఖరి పదర్శిస్తున్నట్లు కన్పిస్తుందన్నారు.ఏదైన అభివృద్ధిచేసేటపుపడు ఒకటికి రెండుమార్లు ఆలోచించి ఏ ఒక్కరికి నష్టం లేకుండా అందరికీ అనుకూలంగా ఉండేలా భూ సేకరణ చేపట్టాలన్నారు. కానీ అలా కాకుండా కేవలం కంపెనీ యజమానులకు లాభం చేకూర్చేలా ఒకటికి రెండుమార్లు అలైన్‌మెంట్ మార్పుచేయడం సరైందికాదన్నారు. ఒకవేళ తప్పనిసరి పరిస్థితిలో బలవంతంగా రైతుల నుంచి భూమి తీసుకోవాల్సి వస్తే ఆ రైతుల భూమికి మార్కెట్‌లో ఉన్న ధరకు అదనంగా 10రెట్లు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట రాష్ట్ర నాయకుడు ఉజ్జిని రత్నాకర్‌రావు, జిల్లా, మండల నాయకులు ఉన్నారు.


మునుగోడులో టీ తాగుతూ మాట్లాడుతున్న సాంబశివరావు, సత్యం

పాఠశాలలో సీసీ కెమెరాల ఏర్పాటు

కేతేపల్లి : స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఆవరణలో దాత సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను బుధవారం అమర్చారు. పాఠశాలలో వాచ్‌మెన్ పోస్టు ఖాళీగా ఉండటంతో వరుసగా సెలవులు వచ్చిన రోజుల్లో ఆకతాయిలు పాఠశాల ఆవరణలో మద్యం సేవించి ఖాళీ సీసాలను అక్కడే పగుల గొడుతున్నారు. తరగతి గదుల, బాత్‌రూం తలుపులు, తాగునీటి నల్లాను ధ్వంసం చేస్తున్నారు. అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు సీసీ కెమెరాల ఏర్పాటుకు దాతలు సహకరించాలని సీనియర్ ఉపాధ్యాయులు వై.నర్సిరెడ్డి విజ్ఞప్తి చేశారు. దీంతో స్పందించిన పాఠశాల పూర్వ విద్యార్థి బందనాథం ఆరోగ్యం పాఠశాలకు రూ.15వేల విలువైన 4 సీసీ కెమెరాలు అందజేశారు. ఇదే పాఠశాలలో చదువుకున్న నోముల రమేష్ ఎటువంటి సర్వీసు చార్జ్ లేకుండా సీసీ కెమెరాలను బిగించడంతో పాటు రూ.2వేల విలువైన పరికరాలను ఉచితంగా అందజేశాడు. పాఠశాలలో సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన ఆరోగ్య, రమేష్‌లను పాఠశాల హెచ్‌ఎం వి.రఘు, ఉపాధ్యాయులు వై.నర్సిరెడ్డి అభినందించారు.



కేతేపల్లి పాఠశాలలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు

సమయానుకూలంగా బస్సులు నడపాలి


పెద్దకాపర్తిలో బస్సులు నడపాలని కోరుతూ నిరసన తెలుపుతున్న విద్యార్థులు, గ్రామస్తులు.

చిట్యాల : విద్యార్థుల కాలేజీ సమయాలకు అనుగుణంగా చిట్యాల మండలం మీదుగా నల్లగొండకు వెళ్లే ఆర్‌టీసీ బస్సులను నడపాలని కోరుతూ చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామ శివారులో సర్వీస్ రోడ్డులోని బస్ స్టాప్ వద్ద బుధవారం విద్యార్థులు, గ్రామస్తులు రస్తారోకో చేశారు. కాలేజీ సమయంలో నడిచే ఆర్టీసీ బస్సులను ఇటీవల డీపో అధికారులు నడపటం లేదు. దీంతో పెద్దకాపర్తి, వెలిమినేడు, గుండ్రాంపల్లి, చిట్యాల మీదుగా నల్లగొండకు వెళ్లేందుకు సకాలంలో బస్సులు రాకపోవడంతో విద్యార్థులు కాలేజీలకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. వెంటనే ఆర్‌టీసీ విద్యార్థుల సమాయాలకు అనుగుణంగా బస్సులను తిరిగి నడపాలని కోరుతూ ఆర్‌టీసీ అధికారులకు విద్యార్థులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సౌమ్య, సమ్రీన్, సోని, పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

కేతేపల్లి : ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సివిల్ సప్లయ్ జిల్లా అధికారి, మండల స్పెషల్ ఆఫీసర్ జె.హరీశ్‌కుమార్ వంట ఏజెన్సీలను ఆదేశించారు. కేతేపల్లిలోని ఎస్సీ బాలుర వసతిగృహాన్ని, చెర్కుపల్లిలోని కేజీబీవీ పాఠశాలను బుధవారం ఆయన సందర్శించారు. ఈసందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న వసతులు, మధ్యాహ్న భోజన వంటలను పరిశీలించారు. అనంతరం కేతేపల్లిని పీహెచ్‌సీ కేంద్రాన్ని సందర్శించిన ఆయన పలు రికార్డులను పరిశీలించారు. అయన వెంట ఎంపీడీఓ బి.శ్రీనివాసరావు, తహసీల్దారు రమాదేవి, ఎంపీఓ నాగలక్ష్మి, ఏవో బి.పురుషోత్తం తదితరులు ఉన్నారు.


కేతేపల్లి : వంటగదిని పరిశీలిస్తున్న మండల స్పెషల్ ఆఫీసర్ హరీశ్

కేజీబీవీ తనిఖీ

శాలిగౌరారం : మండలకేంద్రంలో ఉన్న కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ)ను మండల ప్రత్యేక అధికారి, జిల్లా లీగల్ మెటలారజీ అధికారి శ్రీనివాస్, ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి, మండల విద్యాధికారి సైదులు బుధవారం తనఖీ చేశారు. వండిన ఆహారాన్ని తరగతి గదులు నిత్యావసర వస్తువుల స్టోర్‌రూం, విద్యార్థుల మౌలిక సదుపాయాలను పరిశీలించారు. వారివెంట కేజీబీవీ ఇన్‌చార్జ్ ఎస్‌ఓ నాగరాణి, సిబ్బంది తదితరలుఉ ఉన్నారు.

యూరియా కోసం రైతుల రాస్తారోకో


నార్కట్ పల్లి -అద్దంకి రహదారిపై రాస్తారోకో చేస్తున్న రైతులు

తిప్పర్తి : యూరియ కొరత తీర్చాలని డిమాండ్ చేస్తూ రైతులు బుధవారం మండల కేంద్రంలోని నార్కట్‌పల్లి-అద్దంకి రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ యూరియా సకాలంలో అందడంలేదని, అరకొరగా వస్తుందని ముందు వచ్చిన వారికే ఇస్తున్నారని తెలిపారు. యూరియ కొరత లేకుండా అందరికీ యూరియా అందుబాటులో తేవాలన్నారు. అరకొర యూరియా వల్లన పొలాల ఎదుగుదల సక్రమంగా లేదని, దీంతో దిగుబడి తగ్గే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తప్పవు

మునుగోడు : తిను బండారాల వ్యాపారులు, హోటల్ యజమానులు విక్రయించే ఆహార పదార్థాల్లో నాణ్యత లోపిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని నల్లగొండ ఫుడ్‌సేఫ్టీ అధికారి నిమ్మల శివశంకర్ రెడ్డి హెచ్చరించారు. చౌటుప్పల్ రోడ్డులోని ఓ స్వీట్ హౌస్‌లో తినుబండారాల తయారీలో నాణ్యత లోపం ఉందని ఫిర్యాదు అందగా తనఖీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆ దుకాణంలోని పలు తినుబండారాలని పరిశీలించగా కుల్లిపోయినా వాసనతో పాటు నాణ్యత లోపం ఉండటంతో వాటిని ధ్వంసం చేయించాడు. అంతేకాకుండా స్వీట్ హౌస్ అంతా అపరిశుభ్రంగా ఉండటంతో దానిని నిత్యం శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు.


మునుగోడు : స్వీట్ హౌస్‌లో ఆహార పదార్థాలను పరిశీలిస్తున్న ఫుడ్‌సేఫ్టీ అధికారి

నకిలీ వస్తువులు అమ్మితే కఠిన చర్యలు

నాంపల్లి : కిరాణ దుకాణాల్లో నకిలీ, నాణ్యతలేని వస్తువులు అమ్మితే షాపుల యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని నల్లగొండ ఫుడ్ సేఫ్టీ అధికారి శివ శంకర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో బుధవారం తనిఖీ చేసి ఆయన మాట్లాడారు. ప్రతి వస్తువుపై మ్యాన్యుఫాక్చరింగ్ తేదీ, వ్యాలిడీటీ తేదీలు ఉండాలని తెలిపారు. రెండు దుకాణాలకు షోకాజ్ నోటీసులు ఇచ్చారు.

స్కూల్ నిర్మాణాన్ని గడువులోగా పూర్తిచేయాలి

● మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నల్లగొండ : యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవనాన నిర్మాణాన్ని 9 నెలల నిర్ణిత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆదేశించారు. బుధవారం నల్లగొండలో నిర్మాణంలో ఉన్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులను మంత్రి ఆకస్మికంగా పరిశీలించి మాట్లాడారు. 25 ఎకరాల్లో అధునాతన హంగులతో, ప్రపంచ స్థాయి ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మిస్తున్నామని తెలిపారు. లక్షా 10వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో అకడమిక్, అడ్మినిస్ట్రేషన్ భవనాలు నాలుగు బ్లాకులుగా నిర్మిస్తున్నామని తెలిపారు. స్టాఫ్ క్వార్టర్స్, డైనింగ్ హాల్, ఇతర నిర్మాణాలు సమాంతరంగా జరిగేలా చూసుకుంటూ.. పనుల్లో వేగం పెంచాలని నిర్మాణ సంస్థను మంత్రి ఆదేశించారు. ఒకటో బ్లాక్ మొదటి స్లాబ్ అక్టోబర్ చివరి నాటి కంటే ముందే పూర్తయ్యేలా పనిచేయాలన్నారు.


యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ మ్యాప్‌ను పరిశీలిస్తునన మంత్రి

సొసైటీని అభివృద్ధి చేసుకోవాలి


నాబార్డు సీజీఎం ఉదయ్‌భాస్కర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సంపత్‌రెడ్డి

తిప్పర్తి : తిప్పర్తి వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘాన్ని అభివృద్ధి చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని నాబార్డు సీజీఎం ఉదయ్‌భాస్కర్ అన్నారు. ఆయన బుధవారం మండల కేంద్రంలోని సహకార బ్యాంకును సందర్శించారు. బ్యాంకు సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార సంఘం ఆధ్వర్యంలో ఆర్థికంగా బలపడాలన్నారు. తిప్పర్తి నిర్మాణం చేసిన గోదాంను సద్వినియోగం చేసుకోవాలన్నారు. బ్యాంకు ద్వారా రుణాలు , ఇవ్వాలన్నారు. హార్వేస్టర్లకు తదితర రుణాలు మంజూరు చేయాలని సీజీఎంకు డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

కట్టంగూర్ : పౌష్టికాహారంతోనే విద్యార్థులకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌లు శారధారాణి, పద్మావతి అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయంలో మహిళా శిశు సంక్షేమ శాఖ, సఖి సెంటర్ ఆధ్వర్యంలో బాలికలకు ఆరోగ్యం, విద్య ప్రాముఖ్యతపై నిర్వహించిన అవగాహన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. విద్యార్థినులు వ్యక్తిగత పరిశుభ్రత తప్పక పాటించాలని సూచించారు. సెల్‌ఫోన్ వాడకం వల్ల కలిగే అనర్థాలు, అక్రమ రవాణా, బేటి బచావో- బేటి పడావో, లింగబేధం, బాల్యవివాహాలు, ఆరోగ్యం, పరిశుభ్రత, సోషల్ మీడియాతో కలిగే చెడు ప్రభావాలపై బాలికలకు అవగాహన కల్పించారు. ఆపద కాలంలో హెల్ప్ లైన్ నెంబర్స్ 1098, 100, 181 నెంబర్‌లకు ఫోన్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా ఎస్‌ఓ నీలాంబరి, సఖి సెంటర్ కౌన్సిలర్ నాగమణి, టి హబ్ కౌన్సిలర్ శ్రీదేవి ఉపాధ్యాయ సిబ్బంది ఉన్నారు.


మాట్లాడుతున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం


ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్తా మంజుల, తదితరులు

కట్టంగూర్ : మండల స్థాయిలో ఎంపికైన ఉత్తమ ఉపాధ్యాయులను బుధవారం మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్తా మంజులమోహన్‌రెడ్డి ఘనంగా సన్మానించారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఎస్ పాండరి, దొంత శ్రీనివాసరావు, పోగుల సంపత్‌కుమార్, అంతటి ఆదిలక్ష్మి,కంది స్వప్న, పి రమాదేవి, కె అనిలాకుమారిలను పూలమాల, శాలువాలు, మెమొంటోలతో సన్మానించించారు. అదే విధంగా పాఠశాల అభివృద్ధికి కృషి చేసి విద్యార్థుల సంఖ్యను పెంచిన మల్లారం, ఈదులూరు, మునుకుంట్ల, గార్లబాయిగూడెం, తేలువారిగూడెం ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎంలను, ఉపాధ్యాయులను, ఎంఐఎస్ కోఆర్డినేటర్ కొప్పు గోవర్ధన్‌ను శాలువా కప్పి ఆమె ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జ్ఞాన ప్రకాశ్‌రావు, ఎంఈఓ అంబటి అంజయ్య, ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు వెంకటరమణ, రాములు, సీఆర్‌పీలు పోలగోని రవికుమార్, లింగస్వామి ఉన్నారు.

నార్కట్‌పల్లి : మండలంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో బుధవారం శ్రీ వెంకటేశ్వర సేవా ట్రస్టు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను సన్మానించారు. అనంతరం ట్రస్టు చైర్మన్ సోమనాథశాస్త్రి పాఠశాలకు రూ. 50 వేలు తన సొంత ఖర్చులతో ఆయన తండ్రి జాల అయోధ్య రామయ్య స్మారకార్థం నిర్మించిన స్టేజీని ప్రారంభించి మాట్లాడారు. తన తండ్రి శత జయంతి సందర్భంగా ఈ స్టేజీ నిర్మించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాధ్యాయులు ఎస్.వెంకటేశం, సీతారాంరెడ్డి, కె. జనార్ధన్‌రెడ్డి, సోమనాథశాస్త్రి కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు, సేవా ట్రస్టు సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు రాష్ట్ర స్థాయి వ్యాసరచన పోటీలు

రామగిరి (నల్లగొండ): సత్యసాయి బాబా శత జయంతి వేడుకల సందర్భంగా బుధవారం నల్లగొండలో సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో 11సెంటర్లలో స్కూల్, ఇంటర్, డిగ్రీ స్థాయిలో రాష్ట్ర స్థాయి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. 8, 9, 10 తరగతుల విద్యార్థులకు కృతజ్ఞత పరిపూర్ణ జీవనమునకు మార్గం అంశంపై, ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు వర్తమానంలో మన నడవడి మన భవిష్యత్‌లను నిర్ణయిస్తుంది అనే అంశంపై పోటీలు నిర్వహించారు. పోటీల్లో సుమారు 449మంది విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లాస్థాయిలో, రాష్ట్ర స్థాయిలో మొదటి ముగ్గురు విజేతలకు ప్రశంసా పత్రాలు, బహుమతులు, రాష్ట్ర స్థాయిలో మొదటి విజేతగా గెలుపొందిన వారికి స్వర్ణపతకం అందజేయనున్నట్లు సమితి నిర్వాహకులు తెలిపారు. వ్యాసరచన పోటీ కార్యక్రమంలో సత్యసాయి సేవాసమితి కన్వీనర్ పున్న విశ్వేశ్వర్, కొరివి రాము,ముషం శోభ, కంచర్ల విజయ రెడ్డి, చీదల్ల కృష్ణవేణి, ఊట్కూరి నాగేశ్వరరావు, జగదీష్ కుమార్, నాంపల్లి మురలయ్య, బైరు నర్సింహా, కొరివి యాదగిరి పాల్గొన్నారు.


వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

రేషన్ బియ్యం దందా చేస్తే పీడీ యాక్టు

నాంపల్లి : రేషన్ బియ్యం దందా చేస్తే వారిపై పీడీ యాక్టు నమోదు చేస్తున్నట్లు, పట్టుబడిన వాహనాలను జప్తు చేస్తామని పౌరసరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ ఎమ్మార్వో మాచన రఘునందన్ అన్నారు. బుధవారం ఆయన నాంపల్లిలో మాట్లాడారు. కొందరు రేషన్ బియ్యం అక్రమదారులు రంగారెడ్డి జిల్లా నుంచి వచ్చి నాంపల్లి పరిసర ప్రాంతాల్లో రేషన్ బియ్యం అధిక ధరకు కొనుగోలు చేస్తున్నారని తెలిపారు.

టీకా వేయించాలి

నార్కట్‌పల్లి : మండల పరిధిలోని నెమ్మాని గ్రామంలో బుధవారం పశువైద్య వైద్యుడు రవినాయక్ టీకా పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం 600 గొర్రెలు, 150 మేకలకు పీపీఆర్ టీకాలు వేసినట్లు తెలిపారు. కాపాలదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తొండ్లాయి వీఎల్‌ఓ సీహెచ్ యాదయ్య, గోపాలమిత్ర ఎస్. రమేష్, గొర్రెల సంఘం నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు రేబిస్‌పై అవగాహన

త్రిపురారం : విద్యార్థులు వీది కుక్కల పట్ల అప్రమత్తంగా ఉండాలని పశువైద్యాధికారి డాక్టర్ శశికళ అన్నారు. బుధవారం మండలంలోని నీలాయిగూడెం, అంజనపల్లి గ్రామాల్లోని విద్యార్థులకు వీధి కుక్కల నియంత్రణ, రేబిస్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ శశికళ మాట్లాడుతూ.. వీధుల్లో గుంపులుగా తిరిగే కుక్కలు చాలా ప్రమాదకరమని, విద్యార్థులు ఒంటరిగా వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. కుక్కకాటును నిర్లక్ష్యం చేయకుండా డాక్టర్ల సలహాలు పాటించి రేబీస్ టీకా కోర్సును పాటించాలన్నారు. ప్రభుత్వ వైద్యశాలలను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయలు, విద్యార్థులు పాల్గొన్నారు

బాల్య వివాహాలు చేయొద్దు

మునుగోడు : ఆడ పిల్లలకు 18ఏళ్లు పైబడిన తరువాతే వివాహం చేయాలని రత్తిపల్లి మాజీ సర్పంచ్ మాధగోని రాజేష్ గౌడ్ సూచించారు. బుధవారం ఆ గ్రామంలో నూతనంగా బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటుచేసి బాల్య వివాహాలు చేయొద్దని కోరుతూ ర్యాలీ నిర్వహించారు. అదే విధంగా ప్రభుత్వాలు పేద కుటుంబాలకు చెందిన కిషోర బాలికలకు అందిస్తున్న ప్రోత్సహకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, ఐసీడీడీఎస్ సూపర్‌వైజర్ నాగమణి, అంగన్‌వాడీ కార్యకర్త మంగమ్మ, ఆశావర్కర్ లింగమ్మ, వీఓఏ సుజాత తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ అందజేత

నార్కట్‌పల్లి : మండలంలోని ఏపీ లింగోటం గ్రామానికి చెందిన శేక్ నన్నిబి హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. ఆమెకు మంజూరైన రూ.2లక్షల ఎల్‌ఓసీ పత్రాన్ని బుధవారం చెరువుగట్టు మాజీ ధర్మకర్త గడ్డం పశుపతి అందజేశారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో బాధితురాలికి ఈ సహయం మంజూరైనట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చెరుకు నాగరాజు, పార్టీ నాయకులు కొరివి శివరామ్, బైరెడ్డి రాంగోపాల్ రెడ్డి, తండ సైదులు, ఓరుగంటి శివకుమార్, మెడబోయిన కల్యాణ్, రాజేష్, పాల్గొన్నారు.